50th Year of Publication స్వర్ణోత్సవ సంవత్సరం

Regd. No H. NI. 18. ఏడ్పిపత 50 పైసలు శుక్రవారం 25-1-1980

Phone : 1843
20 సంవత్సరముల పరువు కలిగిన ఎవరైనా
B. A./B. Com లు కావచ్చు
పోస్టలు ట్యూషను కలదు.
ఉచిత Prospectus కొరకు వ్రాయండి.
రాజు ట్యుటోరియల్స్
H. O.: Near V. R. College Nellore.
B. O.: Opp. Fish Market, Nellore.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 51 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 4

Grams XEROX
జెరాక్స్ (ఫోటోస్టాట్)
ఫోటో ప్రింటింగ్ సర్వీస్
ఫోన్ : 649
Rtn. డి. సి. హరిబాబు
రాజా థియేటర్ దగ్గర - నెల్లూరు
సర్టిఫికేట్లు, మార్కులిస్టులు, జాబితాలు ప్రాంసరీనోట్లు, లైసెన్సులు, ప్లానులు, రేడియో డయాగ్రాములకు కాపీలు ఇవ్వబడును

# పంచాయతీ ఎన్నికల రాత ఈసారీ వాయిదాయేనా?

పంచాయతీ సమితుల ఎన్నికల తేదీలు ప్రకటించబడ్డాయి; ఒక్క నెలలోనే తేదుల మార్పు జరిగిందనుకోండి. ప్రదేశ్ ఇందిరా కాంగ్రెస్ సంఘం తేదీనుగుణంగా దరఖాస్తుల స్వీకరించే తేదీని పొడిగించి ది. పంచాయతీ ఎన్నికల విషయంలో ప్రభుత్వ వైఖరి కొండంతరాగం తీసి తుమ్మ[illegible] అన్నట్లు వుంటున్నది కాబట్టి, ఈసారి మాత్రం ఆ సాంప్రదాయానికి భిన్నంగా ఎందుకు వ్యవహరిస్తుంది అని కొందరి అనుమానం. అంటే ఈసారికూడా పంచాయతీ ఎన్నికలరాత వాయిదాగానే వుండబోతుంది అని వారి వూహ.

హైదరాబాదు శాసన సభ్యులతో సందడిగానే వుంది. శాసన సభల సమావేశాలు జరుగుతున్నప్పటికీ కాస్త రద్దీగానేవుంది ఈ రద్దీకి రెండు మూడు కారణాలుండవచ్చు. సమితి ఎన్నికలు, అభ్యర్థులు గిభ్యర్థుల విషయం ఒకటిగా వుంటుంది. నెల్లూరు జిల్లా శాసనసభ్యుల కూడా దాదాపు అందరూ అక్కడ హాజరై వున్నారు. సమితి అధ్యక్ష అభ్యర్థుల నిర్ణయంలో శాసనసభ్యుల అభిప్రాయానికి విలువ ఇవ్వబడుతుంది కాబట్టి, ముందు జాగ్రత్తగా తమ తమ అభ్యర్థుల విషయం దృష్టికి తీసుకోడానికి, లేదా గట్టిగా ప్రయత్నించుకోడానికి ఎం. ఎల్. ఎ. లు హైదరాబాదులో గుమికూడారనుకోవచ్చు. అభ్యర్థుల నిర్ణయం శాసనసభ్యుల ఇష్టానుసారం జరుగుతుందని ముఖ్యమంత్రి మర్యాద కోసం ప్రకటించారుకాని, అసలు నిర్ణయాధికారం ఆయామంత్రులకు, వివాదాల పరిష్కారాధికారం ముఖ్యమంత్రికి వుంటుందని అనుకోవడం జరుగుతున్నది శాసన సభ్యులు సూచించే అభ్యర్థులైనా ఆయా మంత్రుల ఆమోదంతో నిర్ణయింపబడవలసిందేకాని, వాళ్ళ సూచనలన్నీ గుడ్డిగా ఆమోదింపబడతాయని ఎవరూ అనుకోవడంలేదు అట్లని శాసనసభ్యులు విస్మరింపబడతారనికాని, వారి సూచనలు త్రోసివేయబడతాయనికాని భావించడం పొరపాటు.

**మా రాజకీయ పరిశీలకుడు**

శాసనసభ్యుల ఆరాటం, వుబలాటాలు అభిరుచు దండగేనా అనే సందేహం లేకపోలేదు. ఎన్నికలు జరగడంకంటే మరొక వాయిదా పడడానికే ఎక్కువ అవకాశాలని రాజకీయజ్ఞుల వూహ వారి ఊహే సరియైందని, జరిగి తీరుతుందని బల్లగుద్ది వాదించలేము. కాని ఎన్నికలు జరగకపోవచ్చుననడానికి వారిచెప్పుతున్న కారణాలివీ-

సమితుల - తాలూకాల ఏకీకరణ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ఇప్పుడు చేపట్టడం ఏప్రెల్‌లో సమితి ఎన్నికలకు వీలు కలగజేసేటట్టదని వదంతుల అభిప్రాయం. ఆ కార్యక్రమం ఇంకా ప్రారంభదశలోనే వుంది. ప్రతిపాదనల రూపంలోనేవుంది. వీటి మీద ముఖ్యమంత్రిగారు 5 తేది ప్రాంతీయ సమావేశాలు తిరుపతిలో ప్రారంభిస్తున్నారు. వాటిమీద ఎన్ని వివాదాలు, ఎన్నిదావాలు రాబోతాయో ఊహించలేము. అధికార శాసనసభ సమావేశాలలో ఈ కార్యక్రమం నడుస్తున్నది అందువల్ల అది ఎంతవరకు ముందుకు సాగుతుందోననే సందేహం వుండనేవుంది.

ఎన్నికలు జరగకపోవచ్చుననే వూహాగానానికి పరిశీలకులు చూపుతున్న రెండవ కారణం శాసనసభ సమావేశాలు. ఇవి ఫిబ్రవరి 8 తేదీ నుండి మార్చి 20 తేది వరకు జరుగుతాయి. అంటే శాసనసభ్యులు దాదాపు రెండుమాసాలపాటు హైదరాబాదులోవుండి పోవలసివస్తుంది అల[illegible] వారు ఎన్నికలకు సిద్ధం కాడానికి వ్యవధి చాలదు అసలు ముఖ్యమంత్రికి ఏప్రెల్‌లో ఎన్నికలు జరిపే వుద్దేశమేవుంటే, పూర్తి బడ్జెట్ సమావేశం ఏర్పాటుచేసివుండేవారు కాదని, ఓట్ ఆన్ ఎకౌంట్ తీసుకొని కుప్పంగా ముగించివుండేవారని కొందరి అభిప్రాయం.

మూడవది-రాజకీయపరిస్థితులు సమితి ఎన్నికలకు అర్హుడవడవచ్చునని విషయజ్ఞుల అభిప్రాయం.

అయితే ఎన్నికల తేదులు ఎందుకు ప్రకటించవలసి వచ్చింది అనే మీమాంస లేకపోలేదు. దానికి ఎవరికి తోచిన కారణాలు వారు వూహించుకోవలసిందే కాని ఇదమిద్ధంగా చెప్పలేము కాని కొందరు నిశిత దృష్టిగల రాజధాని రాజకీయ వాదులు వూహించడం-శాసనసభ్యులను పట్టి పెట్టుకోవడానికి వేసిన ఎత్తుగడ అని వారి వూహ. ఇది నిలిపిగా, కొంచెం కనుపించడం లేదూ!

....కొరవ 7వ పేజీలో

# మంత్రివర్గ పునర్నిర్మాణం ప్రసక్తి లేదా?

తాను కేంద్రానికిపోవడంలేదని ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి అంతస్పష్టంగా ప్రకటించినా, ఆయన్నుగూర్చి, ఆయన మంత్రివర్గాన్నిగూర్చిన ఊహాగానాలు మాత్రం నిర్విరామంగా సాగుతూనే వున్నాయి. ఆయన కేంద్రానికి పోవడం లేదంటే ఎవ్వరూ నమ్మడంలేదు; ఈనాడు కాకుంటే ఇంకొరోజైనా పోయితీరుతారని ఒక నిశ్చయూహ. అందువల్ల మంత్రివర్గ పునర్నిర్మాణమేమిటి, అసలు నిర్మాణమే వుండబోతుందని కొందరి విశ్వాసం.

మరికొందరికేమో, చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగానే కొనసాగి, వెంటనే మంత్రివర్గంలో చేర్పులు మార్పులు చేస్తారనిఅంటారు. హైదరాబాదులో శాసనసభ్యుల అకాలసందడికి ఈ ఆశ ఒకముఖ్యకారణంగా వుండవచ్చు దీనికి తగినట్లు పత్రికలుకూడా వూహాగానాలు ప్రారంభించాయి- కొత్తరక్తం గిత్తరక్తమంటూ! ఈ వార్త ఆశాజీవులను మరీ ఆరాటపరుస్తుంది; వారికి నిద్రలేకుండా చేస్తుంది.

మంత్రివర్గ పునర్నిర్మాణ సమస్య చాల కాలంగా నిక్కబొడుచుకున్నమాట నిజమే. ముఖ్యంగా హరిజన స్థానాల భర్తీ చేయవలసినమాట కూడా నిజమే. [illegible] వున్న ఆ సమస్యాపరిష్కారానికి ముఖ్యమంత్రి పూనిక వహించనున్న[illegible] విషయం సైతం నిజంకావచ్చు. కాని మంత్రివర్గ పునర్నిర్మాణం ఇప్పుడు జరగదనేమాట ఇంకో మూలనుండి గట్టిగా వినబడుతున్నది. సమితి ఎన్నికల కోసమే, మంత్రివర్గ నిర్మాణ సమస్య కూడా చెందుతుందని వారిభావం. అంటే అవి ఎందుకు జరుపరాదనుకున్నారో, ఇవీ అందుకే జరుగుతుండాలున్నారని వారి వ్యాఖ్య. ఏది నిజమవుతుందో చూడాలి!

**హైదరాబాదు వర్తమానం**

సమితి ఎన్నికలు, మంత్రివర్గ నిర్మాణం కంటే రాజధానిలో ఎక్కువగా గుసగుసలాడుకుంటున్న విషయం- [illegible] రాజీనామా. అంటే నాదెండ్ల భాస్కర మంత్రి గారి రాజకీయ ప్రవాసాన్నిగూర్చి అన్నమాట. విచిత్రము విస్మయము కల్గించే విషయం, తనకు ఎంతో ప్రతిపత్తి కల్గించిన డాక్టర్ చెన్నారెడ్డిగారికి [illegible] ఆయన స్థానానికి తాను [illegible] ప్రయత్నించడమే. కాని కథ బెడిసికొట్టినట్టుంది- ఆ కథ కనుమీను హైదరాబాదులో అందరినోళ్లలో నానుతున్నది. దాని తర్వాత పరిణామాలేమైనా పుటతాయా? మాజీ మంత్రి మంత్రివర్గ పునర్నిర్మాణాన్నిగూర్చి ఆలోచిస్తున్నారన్న వార్తకు, దీనికి సంబంధమేమైనా వుంటుందా?

VISIT
HOTEL RR
GRAMS : 'AARAR'
PHONE : 71815 PP
65, 5th MAIN, GANDHINAGAR,
BANGALORE-560 009.
THE ONLY PLACE IN BANGALORE FOR
*DELICIOUS ANDHRA STYLE*
VEG-NON VEGETARIAN MEALS

